మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004


# విజయభాను

Star Facilities
with
Economic
Price
@ 1399/-
Hotel
VB Grand
Centrally
located
with good
hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, మంగళవారం 28-08-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 327 పేజీలు : 8 వెల : 1 రూపాయి



# జన్మదిన శుభాకాంక్షలు



ఒక "నమ్మకం"
ఒక "భరోసా"
ఒక "ఆత్మీయత"
ఒక "త్యాగం"
ఒక "పోరాటం"
ఒక "ధైర్యం"
అందుకే మీరు మా బలం
మేము మీ దళం
జనంకోసం పుట్టిన మా అన్నయ
గౌ॥ శ్రీ బొగ్గు శ్రీను గార్కి
జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ బొగ్గు శ్రీను గారు
జనసేన ఉత్తర నియోజకవర్గం నాయకులు
జై భారత్‌నగర్ గ్రామ అధ్యక్షులు

కాండ్రేగుల శివ అప్పారావు
పుక్కళ్ళ ప్రసాద్
వెంకటేశ్వరరావు (చిన్ని)
కార్తిక్ కుట్ట
సందీప్
గండిబోయిన నూకరాజు
యస్. నాగేశ్వరరావు
వేగి వెంకటేష్
సనపల చిన్నబాబు
నల్ల కిరణ్ కుమార్
జి. కనకరాజు
దీప్ కుమార్
కోసూరు వినయ్
చిన్న మర్రిపాలెం
దాసరి శ్రీనివాసరావు
దీన బంద్
విజయవాడ శ్రీను
పండా శ్రీను
సురేష్ ఖాన్
సిద్దు
ఇంద్రానగర్ (రాము)
జట్ని నారాయణ
సురేష్ జాక్సన్

## బొగ్గు శ్రీను మిత్రమండలి

# విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 29న ఛలో విద్యుత్‌సౌధ



విశాఖపట్నంః విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు ఆగస్టు 29న ఛలో విద్యుత్‌సౌధా (విజయవాడ) కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొవాలని విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక నాయకులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జగదాంబ వద్ద గల ఎన్‌పిఆర్ భవన్‌లో ఛలో విద్యుత్‌సౌధా పోస్టర్‌ను ఐక్యవేదిక నాయకులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థల్లో 24వేల మంది వివిధ విభాగాల్లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. వీరిని దశలవారీగా రెగ్యులరైజ్ చేయాలని, సమానపనికి సమాన వేతనం చెల్లించాలని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దుచేసి యాజయాన్యమే నేరుగా జీతాలు చెల్లించాలని, మీటర్ రీడర్స్, బిల్ కలెక్టర్స్, స్టోర్స్‌లో పనిచేస్తున్న లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికులకు పీస్‌రేట్ విధానాన్ని రద్దు చేసి నెలవారీ జీతాలు చెల్లించాలని, ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబానికి 25లక్షలు నష్టపరిహారం, ఉద్యోగం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదిత డిమాండ్లతో ఫిబ్రవరి 20వ తేదీ నుండి మార్చి 6వ తేది వరకు పెద్ద ఎత్తున్న రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసామన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం "మీ సమస్యలపట్ల సానుకూలంగా ఉన్నామని, సమస్యలను పరిష్కారం చేస్తామని" హామీ ఇచ్చిందన్నారు. కానీ నేటికి 5నెలలు గడిచినా ఏఒక్క సమస్యను పరిష్కారం చేయకుండా కాలయాపనచేస్తూ కార్మికుల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటుం దన్నారు.

చాలీచాలని జీతాలతో కుటుంబాలని పోషించుకోలేక విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరూ మరో దశ పోరాటానికి సిద్ధమయ్యారని, దానిలో భాగంగానే ఈనెల 29న ఛలో విద్యుత్‌సౌధా కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక పిలుపునిచ్చిందన్నారు. విశాఖజిల్లాలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరూ తమ సమస్యలు పరిష్కారం కోసం ఈ కార్యక్రమానికి తరలిరావాల్సిందిగా విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎపిఇపిడిసిఎల్ మీటర్ రీడర్స్ యూనియన్ కార్యదర్శి కె.శివారెడ్డి, రామకృష్ణ, సెక్షన్ ఆపరేటర్స్ నాయకులు పరశు రాం, సబ్ స్టేషన్ ఆపరేటర్స్ నాయకులు అచ్చిమ నాయుడు, షరీఫ్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సముద్రంలో చిక్కుకున్న వారిని రక్షించిన మెరైన్ పోలీసులు



**ప్రమాదకరం**
**మెరైన్ సి.ఐ డి.వి.జే.రమేష్**

విశాఖపట్నంః సముద్రంలో స్నానానికి వెళ్ళి చిక్కుకున్న ముగ్గురు వ్యక్తులను మెరైన్ పోలీసు లు రక్షించి సమీప ఆస్పత్రికి తరిలించారు . ఇందుకు సంబందించి మెరైన్ సి.ఐ డి.వి.జే రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . ఛతీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన సామంత్ షాహు (28), హేమంత్ షాహు (48 ), నిఖిల్ షాహు (18 ), ఒకే కుటుంబానికి చెందిన వారు . విహార యాత్రకి నగరానికి వచ్చిన వీరు సోమవారం ఉదయం మద్యం సేవించి ఋషి కొండ బీచ్ లో స్నానానికి వెళ్ళి సముద్రంలో అలల తాకిడికి లోపలికి వెళ్లిపోయారు . వీరిని గమనించిన అక్కడి స్థానికులు మెరైన్ పోలీసులకు సమాచారం అందించారు . అప్పటికే ఆప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న మెరైన్ పోలీసులు గజ ఇతగాళ్ల సహాయంతో వారిని రక్షించి ఆస్పత్రికి తరలించారు . ఎస్ .ఐ రమేష్ , సిబ్బంది పాల్గొన్నారు .

**మద్యం మత్తులో సముద్రంలోకి ప్రవేశించడం**

మద్యం మత్తులో సముద్రంలోకి ప్రవేశించడం ప్రమాదకరమని మెరైన్ సి.ఐ డి.వి.జే రమేష్ యాత్రికులకు అవగహన కల్పించారు . సముద్రం స్నానాలకు దిగే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా సముద్రం ప్రమాదకర ప్రాంతల్లో ఈతకు దిగరాదన్నారు . సముద్రం ఒడ్డున మాత్రమే స్నానమాచరించాలని సూచించారు . హెచ్చరిక బోర్డులు వున్నచోట ఈతకు దిగవద్దని హెచరించారు .

# కేరళ వరద బాధితులకు పాత్ర బీపీఓ 6 లక్షల వితరణ



మాధవధారః ఇటీవల కేరళలో వచ్చిన వరదలు కారణంగా అక్కడున్న సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశంతో పాత్ర బీపీఓ హెచ్ ఆర్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ పిండి అన్నారు .ఈ మేరకు సోమవారం పాత్ర ఇండియా బీపీఓ ఆధ్వర్యంలో సేకరించిన రూ 6 లక్షల రూపాయల చెక్కును కేరళ కళాసమితి ఉపాధ్యక్షుడు జార్జ్ థామస్ మరియు వారి సభ్యులకు ఆయన పాత్ర బీపీఓ మురళీనగర్ అందచేశారు . ఈ కార్యక్రములో కేరళ కళ సమితి కోశాధికారి మనోజ్కుమార్ జాయింట్ సెక్రటరీ తులసీరామ్ కార్యదర్శి తహంగాచ, కోశాధికారి మనోజ్ కుమార్ మాజీ అధ్యక్షుడు విజయ్ కుమార్ , సీ హెచ్ మోహన్ దాస్, పాత్ర ఇండియా మానేజ్మెంట్ గ్రూప్ సాజు మధుపల్లి , ఏ జి ఎం ఆపరేషన్స్ సురేష్ కారి , ఫ్రసీనియర్ మేనేజర్ మణికంఠ మేనేజర్ భార్గవ్ మరియు పాత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# హెవీ క్రేన్ ఓనర్స్ సర్వసభ్య సమావేశం



కంచరపాలెంః విశాఖపట్నం హెవీ క్రేన్ ఓనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం సోమవారం ఓ హోటల్లో జరిగింది .ఈ సందర్భంగా హెవీ క్రేన్ ఓనర్స్ అసోసియేషన్ పలు సమస్యలను ఎదుర్కొంటోందని అసోసియేషన్ చైర్మన్ పూసర్ల రాజేష్ పేర్కొన్నారు .ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు రంగ సంస్థలు వారు గుత్తేదారులతో సమస్యలు తలెత్తినప్పుడు క్రేన్లను బయటకు వదలకుండా ( కిరాయికి తెచ్చిన క్రేన్లు ) నిలిపివేస్తున్నారని తద్వారా ఆయా క్రేన్ యాజమాన్యం కొన్ని లక్షల రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు .ఈ తరహా సమస్యలను పునరావృతం అవకుండా కాకుండా ఉండేందుకు క్రేన్ ఓనర్స్ అసోసియేషన్ తగు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీఎస్టీని మేము స్వాగతిస్తున్నామని కానీ దానిపై పూర్తి అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా గుర్తుచేశారు .అదేవిధంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కాంట్రాక్టర్లు మన ప్రాంతాల్లో పని చేస్తూ ఐజీఎస్టీ బిల్లులు అడగడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు . ఇటీవల కేరళలో సంభవించిన వరదలకు కారణంగా ఎంతో ప్రాణ నష్టం జరిగి ఇల్లు కోల్పోయిన వారు, సర్వం కోల్పోయిన వారు ఉన్నారని వారికి అల్ ఇండియా క్రేన్ ఓనర్స్ అసోసియేషన్ తరపున విరివిగా వారు విరాళాలు పంప వలసిందిగా కోరడం అయిందన్నారు .చమురు ధరలు పెరిగిన నేపథ్యంలో డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తేవాలని కేంద్ర ప్రభుత్వానికి కోరడం అయిందన్నారు.

కార్యక్రమానికి ముందు ఇటీవల కేరళలో సంభవించిన వరదల కారణంగా మరణించిన బాధిత కుటుంబాలకు కాసేపు మౌనం ప్రకటిం చారు, ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు లీలా రాఘవరావు ,ఉపాధ్యక్షుడు డివివి కృష్ణంరాజు, కార్యదర్శి వెంకుమహంతి చంద్రశేఖర్, కోశాధికారి పీలా కోటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ పిల్లా కోటేశ్వరరావు, వినయ కుమార్ ,బీవీ రవీంద్రరెడ్డి, మరియు అధిక సంఖ్యలో క్రేన్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# హెచ్‌పిసిఎల్ ఉద్యోగులు 2.5 కోట్లు రూపాయలు ఆర్థిక సహాయం

విశాఖపట్నంః కేరళ వరద బాధితులకు హెచ్‌పిసిఎల్ ఉద్యోగులు, ఆఫీసర్లు మొత్తం కార్పొరేషన్ పరిధిలో 11వేల మంది ఒకరోజు వేతనం 2.5కోట్ల రూపాయలు ఆర్థిక సహాకారం చేస్తున్నారు. గత శతాబ్దంలో ఎప్పుడూ లేనంతగా భారీగా వర్షాలు కురవడంతో నదులన్నీ పొంగిపోయాయి. అనేక గ్రామాలు వరద నీటితో మునిగిపోయాయని, వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారని కేరళ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. దాదాపు 7 లక్షల మంది నిరాస్రులయ్యారు. మానవత దృక్పదంతో భాద్యతగల పౌరులుగా ఈ సహాకారం చేయాలని ఉద్యోగులందరం భావించాం.

# వైకాపా విశాఖ జిల్లా ఎస్సి సెల్ అద్యక్షుడిగా రెయ్యి వెంకటరమణ



కంచరపాలెంః వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా పార్ల మెంటరీ నియోజకవర్గం ఎస్సి సెల్ అద్యక్షుడిగా రెయ్యి వెంకటరమణను నియమిస్తు వైఎస్సార్ సీపీ అధిష్ఠానం ఉతర్వులు జారీ చేసింది. ఈమేరకు ఉత్త ర్వులు అందుకున్న వెంకట రమణ పార్టీ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై నమ్మకముంచి అప్పగించిన బాద్యతలు శక్తి వంచన లేకుండా నిర్వహిస్తానని పేర్కొన్నారు. పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి వైకాపా విజయానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని వెంకటరమణ ఈసందర్బంగా తెలియజేశారు.

# గాజువాక సమగ్రాభివృద్ధికి చర్యలు

**- గాజువాక ఎమ్మెల్యే పి.శ్రీనివాసరావుతో క్షేత్ర పర్యటన**
**- సమస్యలు వివరించిన శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు**
**- కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం : గాజువాక జోన్ సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు జివియంసి కమిషనర్ హరినరాయణన్ పేర్కోన్నారు. గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుతో కలసి సోమవారం పలు ప్రాంతాలలో పర్య టించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రహ దారుల విస్తరణ, కాలువల ఏర్పాటు, పార్కుల ఏర్పాటు, అభివృద్ధి, ఆటస్థలాల అభివృద్ధికి చొరవ చూపాలని కమిషనర్‌ను కోరారు. రహదారి విస్తరణ కోసం స్థలాలను కొలిచి వివ రాలు నమోదు చేశారు. స్థానికులు ముందుకు వస్తే తప్పనిసరిగా రహదారి వెడల్పు కార్యక్రమం చేపడతామని లేకుంటే ప్రస్తుత రోడ్లనే మెరుగు పరుస్తామని పేర్కోన్నారు. ఈ సందర్భంగా సరస్వతి టింబర్ డిపో ఏరియా, 60 అడుగుల రోడ్, వుడా కాలనీ, గోపాలరెడ్డి జంక్షన్, పాత గాజువాక, జగ్గుజంక్షన్, కణితిరోడ్, వినాయక నగర్, దర్గా సెంటర్, బి.సి రోడ్ జంక్షన్, జాగృతి కోచింగ్ సెంటర్, హైస్కూల్ రోడ్ వడ్లపూడి ఆర్.హెచ్.కాలనీ, సిద్దార్థనగర్ లలో పర్యటించి పలుసూచనలు చేశారు. శాసనసభ్యులు స్థానిక సమస్యలు వివరించి పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. పర్య టనలో జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, యస్.ఇ ప్రసాదరాజు, ఇ.ఇ వేణుగోపాల్, రాజా రావు, ఏ.యం.ఓ.హెచ్ డా.ధవళ భాస్కరరావు, ఏసిపి శ్రీదేవి, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జోనల్ కార్యా లయంలో శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుతో బాటు కమిషనర్ ఫిర్యాదులు, విజ్ఞప్తులు స్వీకరించారు.

# డయల్ యువర్ కమిషనర్‌కు 20 ఫిర్యాదులు



విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యా లయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి మూడు, రెండవ జోన్‌కు సంబంధించి రెండు, మూడవ జోన్‌కు సంబంధించి మూడు, ఐదవ జోన్‌కు సంబం ధించి మూడు, ఆరవజోన్‌కు సంబంధించి ఏడు, భీమిలి జోన్‌కి సంబంధించి ఒకటి, అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విభాగానికి సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

భీమునిపట్నం : భీమిలి మండలం తిమ్మాపురం బీచ్ లో గుర్తు తెలియని మృతదేహం ఆదివారం లభ్యమయిన సంగతి పాఠకులకు విధితమే కాగా, మృతిని ప్యాంటు పోకెట్ లో ఉన్న ఫోన్ ఆధా రంగా వాళ్ళ పేరెంట్స్ తెలియజేశారు.వారు ఇచ్చిన వివరాల ఆద రంగా పి.రాము ( 23) ఏలూరు నుంచి వచ్చి గీతం కాలేజీ హాస్టల్ లో వుంటూ బీటెక్ నాలుగవ సంవత్సరం చదువు చున్నాడని తల్లి దండ్రులు తెలిపారు. భీమిలి సి.ఐ. బాల సూర్యారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,

# 30న సిపిఐ సమావేశం

కొయ్యూరు : సిపిఐ మండల కార్యవర్గం, సమితి సమావేశాన్ని ఈ నెల 30న కేడిపేటలోని అల్లూరి స్మారక మందిరం వద్ద నిర్వహించనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేముడు తెలిపారు.

# అత్యాచారానికి గురైన విద్యార్థినికి న్యాయం చేయండి



విశాఖ : విశాఖ ఒకేషనల్ కాలేజ్ నిర్వాహకుడు కుమార్ పై వచ్చిన ఆరోపణలను త్వరితగతిన విచారించి చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనరు మహేంద్ర సింగు లడ్డాకు వినతిపత్రం సమర్పించిన ఎంపీ విజయసాయిరెడ్డి

నిన్న పాదయాత్రలో జగన్‌ను కలిసి ఫిర్యాదు చేసిన బాధిత విద్యార్థిని కార్యక్రమం లో వైయేస్సార్ కాంగ్రెస్సు పార్టీ నగర అధ్యక్షులు మళ్ల విజయ ప్రసాద్, కోలా గురువులు విద్యార్థి యువజన విభాగం అధ్యక్షులు కాంతారావు, కొండా రాజీవ్‌గాంధీ బాధిత విద్యార్థినీ తదితరలు పాల్గొన్నారు.

# జ్ఞానభేరిలో గీతం విద్యార్థుల ప్రతిభ



విశాఖపట్నం : రాష్ట్రప్రభుత్వం ఇటీవల విశాఖలో నిర్వహించిన 'జ్ఞానభేరి' కార్యక్రమంలో గీతం విద్యార్థులు ప్రతిభ కనబరిచి ట్రోఫీలను అందుకున్నారు.బృందగాన పోటీలో ఇంజనీరింగ్ విద్యార్థులు బి.హితేష్ సాయి, పి.మౌళి, గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ విద్యార్థులు ఎన్.శ్రీతేజ, ఎమ్.లక్ష్మీపావనీల బృందం ద్వితయ స్థానంలో నిలిచి ట్రోఫీని అందుకుంది. ఇంజ నీరింగ్ విద్యార్థులలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి నిర్వహించిన ఇన్నోవేటివ్ మోడల్ పోటీలో ఇసిఇ విద్యార్థులు రూపొందించిన 'పంటి ద్వారా వినికిడి సామర్థ్యం' అందించే సాంకేతిక పరికరానికి తృతీయ స్థానం లభించింది. కాగా విజేతలుగా నిలిచిన విద్యార్థు లను సోమవారం జరిగిన కార్యక్రమంలో గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ కె.శివరామకృష్ణ అభినందిం చారు.జ్ఞానభేరిలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ సాంకేతిక పరికరాలు విద్యార్థుల ప్రతిభకు అద్దం పట్టా యని వాటిపై పేటెంట్ హక్కులు పొందాలని ఆయన సూచించారు.

కార్య క్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ఎమ్.ఆర్. ఎస్.సత్యనారాయణ ఇసిఇ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ సెవెంత్ లైన్, విద్యార్థి వ్యవహరాల విభాగం డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ వేణు గోపాల్ పాల్గొని విద్యార్థులను అభినం దించారు.

# ఆక్రమణలు తొలగించాలి



నర్సీపట్నం : ఆక్రమణలు వెంటనే తొలగించాలని తహశీల్దార్ వి.వి.రమణ హెచ్చరించారు. సోమవారం మున్సిపాలిటీ లోని పెదబడ్డేపల్లి వంతెన వద్ద అక్రమ నిర్మాణాల తొలగింపునకు చర్యలు చేప ట్టారు. అక్రమదారులతో మాట్లా డారు. ఆక్రమణలు తొలగిం చకుంటే చర్యలు తప్పవన్నారు. దీనిపై తహశీల్దార్ రెండు రోజుల్లో ఆక్రమణలు తొలగిం చకుంటే తాము తొలగించాల్సిన వస్తుందని హెచ్చరించారు.







# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 28-08-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 327 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## భారత 'సింధూ'రం

### నేడే స్వర్ణ పోరు .. షట్లర్‌గా సింధూ రికార్డ్

### ఫైనల్ చేరిన తొలి భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి



జకర్తా: ఆసియా క్రీడల్లో భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, తెలుగు తేజం పీవీ సింధు చరిత్ర సృష్టించింది. ఆసియా క్రీడల చరిత్రలో ఫైనల్ చేరిన తొలి భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణీగా సింధు నిలిచింది. ఇప్పటి వరకూ ఆసియా క్రీడల్లో మహిళల, పురుషుల సింగిల్స్‌లో ఫైనల్ చేరిన వారు లేరు. ఆసియా క్రీడల బ్యాడ్మింటన్ చరిత్రలో భారత్‌కు ఇప్పటి వరకూ ఒకే ఒక్క సింగిల్స్ పతకం ఉంది. 1982లో దిల్లీలో నిర్వహించిన ఆసియా క్రీడల్లో పురుషుల సింగిల్స్‌లో సయ్యద్ మోదీ కాంస్యం గెలిచాడు.

# పారిశ్రామికవేత్తలకు సువర్ణావకాశం

### 2050 నాటికి ప్రపంచంలో బెస్ట్ డెస్టినేషన్‌గా ఉండాలి

### భవిష్యత్‌లో విద్యుత్ ఛార్జీలు పెంచబోము

### ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



ముంబయి: దేశ ఆర్థిక రాజధాని ముంబయి నగరంలో పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు.. తాజ్ పాలెస్‌లో పారిశ్రామిక వేత్తలకు అమరావతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏపీ దేశంలో అగ్రస్థానంలో ఉండాలని తను విజన్ రూపొందించుకున్నట్లు చంద్రబాబు వారికి తెలిపారు.

2050 నాటికి ప్రపంచంలో బెస్ట్ డెస్టినేషన్‌గా ఉండాలన్నది తమ లక్ష్యమని.. దానికనుగుణంగా గడచిన నాలుగేళ్లుగా ఏపీ వృద్ధి నమోదు చేస్తోందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ వరుసగా అగ్రస్థానంలో నిలిస్తోందన్నారు. విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్, బెంగుళూరు- చెన్నై కారిడార్, కర్నూలు- చెన్నై కారిడార్ ఇలా వేర్వేరు ఉత్పత్తి నోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పెట్రో కెమికల్స్, హెల్త్, పర్యాటక, ఏరో స్పేస్, రక్షణ రంగాలకు విధానాలు ఉన్నాయని, అభివృద్ధి చేసిన భూ బ్యాంకు అందుబాటులో ఉందని పారిశ్రామిక వేత్తలకు సీఎం తెలిపారు.

సౌర విద్యుత్ ఉత్పత్తికి ముందుకు వెళ్తున్నామని, భవిష్యత్‌లో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## నెహ్రూ మ్యూజియంను మూసివేయొద్దు

- ఆయన ప్రతిష్ఠకు భంగం కలిగించొద్దు
- ప్రధాని మోదీకి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ లేఖ



దిల్లీ: దేశ రాజధానిలో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీని మాజీ ప్రధానుల మ్యూజియంగా మార్చాలని కేంద్రం యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. నెహ్రూ ప్రతిష్ఠకు భంగం కల్గించొద్దంటూ లేఖలో కోరారు. దిల్లీలోని తీన్‌మూర్తి తరువాయి 7లో..

## ముస్లింలకు తెదేపా పెద్దపీట

### రాష్ట్ర మంత్రులు

### నేడు జరగనున్న బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన

గుంటూరు: దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ అమలు చేయని రీతిలో ముస్లింలకు తెదేపా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అందించిందని రాష్ట్ర మంత్రులు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరులో నిర్వహించనున్న ముస్లిం మైనార్టీ సదస్సు 'నారా హమారా.. టీడీపీ హమారా' సదస్సు ఏర్పాట్లను తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి కళా వెంకట్రావు, మంత్రులు అయ్యన్నపాత్రుడు, ప్రత్తిపాటి పుల్లా రావు, నక్కా ఆనందబాబు పరిశీలించారు. తెలుగు దేశం అధికారంలోకి వచ్చాక మతసామరస్యానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిందని, తెదేపా హయాంలో మత కలహాలు ఎప్పుడూ జరగలేదని కళా వెంకట్రావు అన్నారు. ఏ రాష్ట్ర తరువాయి 7లో..

# గ్రామాల ముంగిటకే నగదు సేవలు

### డీసీసీసీబీ మొబైల్ ఎటీఎంను ప్రారంభించిన కలెక్టర్

### కార్డు ద్వారా స్వగ్రామంలోనే నగదును పొందవచ్చు

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నంః గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ముఖ్యంగా రైతులు బ్యాంకు నుండి డబ్బు తీసుకునేందుకు ఇకపై పట్టణాలకు వెళ్లనవసరం లేదని, వారి గ్రామంలోనే ఏటీఎం ద్వారా నగద పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సంచార ఏటీఎంను ఆయన ప్రారంభించారు. ఈ వాహనం ద్వారా జిల్లాలోని గ్రామీణ గిరిజన ప్రాంతాలకు బ్యాంకింగ్ సేవలు మరింత విస్తరిస్తాయని పేర్కొన్నారు. వాహనంలో అమర్చిన ఏటీఎం మిషన్ ద్వారా ఏ బ్యాంకు కార్డును ఉపయోగించి అయినా పొందవచ్చన్నారు. సంచార ఏటీఎం మిషన్ ద్వారా ఏ బ్యాంకు కార్డును ఉపయోగించి అయినా నగదు పొందవచ్చునన్నారు. సంచార ఏటీఎం సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. డీసీసీబీ సీఈవో డివిఎస్ వర్మ మాట్లాడుతూ నాబార్డు వారి గ్రాంటుతో రూ. 15 లక్షల వ్యయంతో ఈ సంచార ఏటీఎం వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ జిల్లాకు ఇటువంటి వాహనాలు సరఫరా చేశారని, ఏటీఎంలో రూ. ఐదు లక్షల నగదు ఉంటుందన్నారు. దగ్గరలో ఉన్న బ్యాంకు నుండి ఏటీఎంకు నగదు సరఫరా తరువాయి 7లో..







## ఈ ఏడాది వర్షాలకు 1074మంది బలి

### వెల్లడించిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ



దిల్లీ: ఈ ఏడాది వర్షాలు పలు రాష్ట్రల్లో బీభత్సం స ృష్టించాయి. పక్షం రోజుల పాటు కేరళను వణికించిన వరదలే ఇందుకు సజీవ సాక్ష్యం. 'గాడ్స్ ఓన్ కంట్రీ'గా పేరొందిన కేరళను అతలాకుతలం చేసిన ఈ వర్షాలు లక్షల మందిని నిరాశ్రయులను చేశాయి. కేరళను పూర్వరూపు కోల్పోయేలా చేశాయి. అయితే ఒక్క కేరళలోనే కాదు పొరుగు రాష్ట్రం కర్ణాటకలోనూ దాదాపుగా ఇదే పరిస్థితి. దీంతో దేశవ్యాప్తంగా భారీ వర్షాలకు బలైపోయినవారి సమాచారాన్ని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ఈ ఏడాది ఆగస్టు 26 వరకు దేశవ్యాప్తంగా వర్షాలు, వరదల కారణంగా 1074మంది మ ృతి చెందారని తెలిపింది. ఇందులో కేరళలో అత్యధికంగా తరువాయి 7లో..

# విజయభాను సంపాదకీయం

## కత్తెర పురుగుకు కత్తెర

అనేక దేశాలను గడగడలాడించిన కత్తెర పురుగు మన రాష్ట్రంలో ప్రవేశించిందని తెలువగానే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై చర్యలు తీసుకోవడం ప్రశంసనీయం. ఈ పురుగు రాష్ట్రంలోని దాదాపు ఇరువై జిల్లాల్లో మక్కజొన్న పంటకు వ్యాపించినట్టు తెలుస్తున్నది. దీంతో శాస్త్రవేత్తలు, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి ఈ పురుగు సోకినట్టు గుర్తించడంతోపాటు, రైతులకు ఈ పురుగు నిర్మూలనకు సూచనలు అందిస్తున్నారు. ఈ పురుగు అత్యంత విధ్వంసకరమైంది అయినప్పటికీ, ఆందోళన చెందవద్దని, దీన్ని అరికట్టడం సాధ్యమని వ్యవసాయవేత్తలు భరోసా ఇస్తున్నారు. ఈ పురుగు మన దేశంలో వ్యాపించడమే కొత్త. అంతేకానీ ప్రపంచమంతటికీ కొత్త కాదు. ఇతర దేశాల అనుభవాలను ప్రాతిపదికగా చేసుకొని, మన దేశంలో ఈ పురుగు వ్యాప్తిని అరికట్టవచ్చు. ఈ పురుగును నిర్మూలించే మందులు అందుబాటులో ఉన్నాయని కూడా అధికారులు స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కూడా ఈ పురుగు విషయమై అప్రమత్తత కనిపిస్తున్నది. కర్ణాటకలో ఈ పురుగు విధ్వంసం సృష్టించిన నేపథ్యంలో కేంద్రం స్పందించి వివిధ రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. వ్యవసాయ క్షేత్రాలను జాగ్రత్తగా గమనిస్తూ, నివేదిక పంపించాలని కేంద్రం రాష్ట్రాలను ఆదేశించింది. ప్రపంచస్థాయి ఆహార వ్యవసాయ సంస్థ కూడా భారత్‌కు తోడ్పడుతామని ముందుకువచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దేక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అనేకమంది వ్యవసాయ విస్తరణాధికారులను నియమించింది. వీరు ఎప్పటికప్పుడు రైతులకు తగిన సూచనలు ఇస్తున్నారు. కత్తెర పురుగు వంటి ప్రమాదకర పురుగు వ్యాపించినప్పుడు వ్యవసాయాధికారుల ప్రాధాన్యం మరింత స్పష్టంగా కనబడుతున్నది. తెలంగాణలో కానీ, ప్రపంచవ్యాప్తంగా కానీ కత్తెర పురుగును వెంటనే అరికట్టాలనే పట్టుదల కనబరచడానికి కారణాలున్నాయి. అతి వేగంగా వృద్ధి చెందడం, విస్తరించడం, భారీ విధ్వంసం చేయడం ఈ క్రిమి లక్షణం. ఈ పురుగుకు అతివేగంగా కొన్ని వందల కిలోమీటర్లు ప్రయాణించే లక్షణం ఉన్నది. గాలి వాలుకు ముప్పై గంటల్లో 1600 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. పది రోజుల జీవితకాలంలో రెండు వేల వరకు గుడ్లు పెడుతుంది. ఈ పురుగు ప్రధానంగా మక్కజొన్నను ఆశ్రయించేదే అయినప్పటికీ, ఎనభై రకాల పంటలకు వ్యాపించగలదు. వరి, పత్తి, చెరుకుతోపాటు కూరగాయల కు కూడా వ్యాపించగలదు. ఈ పురుగు వల్ల కొన్ని దేశాలకు ఆర్థికంగా నష్టం కలిగించడంతో పాటు ఉపేక్షిస్తే ఆహార కొరతను కూడా సృష్టించే ప్రమాదం ఉన్నది. ఈ కత్తెర పురుగు మొదట ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికాలలో కనిపించింది. ఆ తర్వాత 2016లో ఆఫ్రికాలోని నైజీరియాలో అడుగుపెట్టిన ఈ విధ్వంసక క్రిమి 22 రెండు కోట్ల ఇరువై లక్షల హెక్టార్లకు వ్యాపించింది. ఆఫ్రికా ఖండంలోని పలుదేశాలను ముంచెత్తి భారీగా విధ్వంసం సృష్టించింది. ఆయా దేశాల మధ్య ఉన్న వ్యాపార సంబంధాలను గమనించిన నిపుణులు ఈ పురుగు మన దేశంతోపాటు ఆస్ట్రేలియా, చైనా, ఇండోనేషియా, ఫిలిపీన్స్, థాయిలాండ్ దేశాలకు వ్యాపించవచ్చునని అంచనా వేశారు. నైరుతి రుతుపవనాల మూలంగా ఆఫ్రికా నుంచి భారత్‌కు చేరి ఉంటుందని ఒక అంచనా. వ్యాపార మార్గాల ద్వారా కూడా వచ్చి ఉంటుంది. మన దేశంలో అడుగు పెట్టిందీ అంటే ఇక దక్షిణాసియా అంతటా విస్తరించే ప్రమాదం ఉంటుందనే ఆందోళన వ్యక్తమైంది. భారత్‌లో వెంటనే దీన్ని అరికట్టకపోతే, ఇటు తూర్పు ఆసియాకు, దక్షిణ చైనాకు, మరోవైపు వాయువ్యాన గల పాకిస్థాన్‌కు వ్యాపించవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కత్తెర పురుగు కర్ణాటకలో కనిపించిన వెంటనే తెలంగాణలో అప్రమత్తం కావలసి వచ్చింది. తెలంగాణలో మక్కజొన్న పంట ఎక్కువ. ఈ పురుగు ప్రధానంగా మక్కనే ఆశ్రయిస్తుంది. పత్తి పంటకు కూడా ఈ పురుగు పట్టే అవకాశాలు ఎక్కువ. తెలంగాణ రైతులు దశాబ్దాలుగా పరాయి పాలన మూలంగా ఎంతో క్షోభను అనుభవించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎరువులు, విత్తనాలు సజావుగా అందించడంతో పాటు, నిరంతర కరెంటు సరఫరా సాగుతున్నది. లక్షలాది ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కలిగింది. భూగర్భజల మట్టం పెరిగింది. గిడ్డంగుల నిర్మాణం మొదలుకొని మౌలిక వసతుల కల్పన సాగుతున్నది. రైతుబంధు పథకం కూడా విజయవంతంగా సాగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల వల్ల రైతులకు భరోసా ఏర్పడ్డది. ఈ దశలో కత్తెర పురుగు వంటివి సోకి విధ్వంసం సృష్టిస్తే, వ్యవసాయరంగ అభివృద్ధికి తీసుకున్న చర్యలు ఫలితాలను ఇవ్వవు.

# మాట నిలబెట్టుకున్న సీతారాం

## సొంత నిధులతో బోరు నిర్మాణం



అనకాపల్లి : జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం గత నెలలో కూండ్రం గ్రామ రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఆ గ్రామంలో సీతారాం సొంత నిధులతో వ్యవసాయ బోరును ఏర్పాటు చేసారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు స్థానిక రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో పలువురు చేరిక.... స్థానిక జనసేన కార్యాలయంలో జనసేన నాయకులు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో భీముని గుమ్మం ప్రాంతానికి చెందిన పలువురు జనసేన పార్టీలో చేరారు. వీరికి సీతారాం కండువా వేసి పార్టీలకి ఆహ్వానించారు. ఈసందర్భంగా సీతారాం మాట్లాడుతూ రానున్నది జనసేన ప్రభుత్వమేనని అన్నారు.

# ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

అనకాపల్లి : సర్వేజన ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరి ఆధ్వర్యంలో మధర్‌ధెరిస్సా జయంతి వేడుకలు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధర్‌ధెరిస్సా చిత్రపటానికి ఎస్సై శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఎస్సై లక్ష్మణరావు, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దొర, వేగి త్రినాధ్ యల్లపు సత్యనారాయణ పిలా హరి, కర్రి రుద్రి అప్పారావు, రాజు, తదితరులు పాల్గొని మదర్ ధెరిస్సా సేవలను కొనియాడారు. అలాగే, స్థానిక 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా, మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు. దీంతో పాటు, స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయం జంక్షన్‌లో ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహానికి మళ్ల సురేంద్ర పూలమాల వేసి, నివాళులు అర్పించారు. కర్రి కిషోర్ ప్రతిష్టించిన ఈ విగ్రహానికి స్థానిక నాయకులు మూర్తి, కొణతాల పూర్ణచంద్రరావు, మళ్ల సూరిబాబు, పి. చందు, కె. పాండు, రంగారావు, గోల్డ్ వాసు, తదితరులు నివాళులు అర్పించి ఆమె అనాధలకు, కుష్టి రోగులకు చేసిన సేవలను కొనియాడారు.

# కేరళ బాధితులకు సహకరించడంపై కృతజ్ఞతలు



నర్సీపట్నం : కేరళ బాధితులకు సహకరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో దీనిపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ కేరళ వరద బాదితుల ర్యాలీకి విచ్చేసి విరాళాలిచ్చిన రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్, మెప్మా, ఐసిడిఎస్, వ్యాపార, వర్తక సంఘాల వారికి కృతజ్ఞతలు తెలియ జేస్తు న్నామన్నారు. ఇప్పటికే రూ.7 లక్షలు విరాళంగా వచ్చా యన్నారు. అదే విధంగా వస్త్ర రూపం, బియ్యం బస్తాలు కూడా వచ్చాయన్నారు.

దీనికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం వైస్ చైర్మన్ సన్యాసి పాత్రుడు, తనయుడు దొరబాబుకు సన్మానం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ వర్తక వాణిజ్య సంస్థలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు అందజేత

రావికమతం : మండలంలోని గుమ్మాల రమణబాబు 2వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో జి.కొత్తూరు, గుడ్డిప ఎంపియుపి స్కూల్‌లోని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, అట్టలు అందజేవారు. హెచ్‌ఎం ఆధ్వ ర్యంలో సుమారు 100 మంది విద్యార్థు లకు అందించారు. ఈ కార్యక్రమంలో కె.గణేష్, కె.సురేష్, మధు, జి.శ్రీను, ఎ.శ్రీను, డి.చక్రి, డి.లక్ష్మీప్రసాద్, జి.లోవ రాజు, పి.రాజునాయుడు, ఎస్.శేషు తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు, పెన్నులను అందజేస్తున్న దృశ్యం

# దళితుల భూములకు రక్షణ కల్పించాలి

విశాఖపట్నం: విశాఖ జిల్లా 11 మండలాల్లో దళితుల డి పట్టా భూములను బలవంతంగా లాక్కుని బడాబాబులకు అప్పగించే విధానానిన రద్దు చేయాలని దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డాబాగార్డెన్స్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పొట్టకూటి కోసం కష్టబడుతున్న దళితుల అసైన్డ్ భూములు, నివాస డి పట్టా భూములను జిల్లా ప్రభుత్వ యంత్రాంగం పరిశ్రమలు, వివిధ సంస్థల ఏర్పాటు కోసం భూ సేకరణ నెపంతో బలంతంగా లాక్కుని వాటిని సమాజంలో పెట్టుబడిదారులకు, బడా బాబులకు ధారాదత్తం చేస్తూ దాలూరులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు.

ఈ సమావేశంలో నక్కెళ్ల నాగమణి, గంటా పాపారావు, గొల్లిమాల అప్పారావు, పుచ్చా కామేశ్వరరావు, చింతాడ సూర్యం, మచ్చా కోటేశ్వరరావు, అరవింద్ కుమార్, సారిక, ఈర్లె శ్రీరాములు, శ్యామ్, తాతపూడి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

# తల్లి దండ్రులు

కనిపించని దైవానికి ప్రతిరూపం కనిపించే తల్లి దండ్రులు
ఈ ధరణిపై నడయాడే ప్రత్యక్ష దైవాలు
సర్వస్వం త్యాగం చేసి తమకున్నదంతా ధారపోసి
రక్త మాంసాలను స్వేదంగా మార్చి
పిల్లల అభ్యునతికీ కృషి సల్పి
జీవన పర్యంతరం త్యాగం చేసి
ప్రతిఫలమేమీ ఆశించని భగవస్వరూపులు
కలికాలం జాడ్యం వలన తల్లిదండ్రుల
కష్టాలను, త్యాగాలను గుర్తుంచుకొని
కృతజ్ఞతాభావం వుంచుకోవడం అటుంచి
కూరలో కరివేపాకు వలే
అవసరం తీరాక, రెక్కలొచ్చి ఎగిరిపోయాక
తోడూ నీడగా వుండడం మానేసి
వారి ఖర్మాన వారిని వదిలేయడం
ఎంతటి దౌర్భాగ్యం, అమానుషం
స్వార్ధానికి, లోభానికి పరాకాష్ట
ధర్మ విరుద్ధం, అధర్మ వర్తనం
అధ: పాతాళానికి జీవితం కుంగిపోవడం
రౌద్రవాది నరక కూపాల ప్రాప్తం

కవిత రచన :
సి.ప్రతాప్
సెల్‌నెం: 90636 22665

# పంచాంగం

a **మేషం** : చిరు వ్యాపారులకు చికాకులు తప్పవు. బంధు మిత్రలాభం, సంతానంలో సఖ్యత, నూతన పరిచయాలు పెరుగును. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహిం చండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. b **వృషభం** : పనులు సక్రమంగా పూర్తికావు. పెండింగు వ్యవహారాలు పూర్తి అగును. విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. c **మిథునం** :వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బ్యాంకు వ్యవహారాలలో పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి. d **కర్కాటకం** : ఉద్యోగులకు ఉన్నత స్థితి పొందుతారు. లాభం కలుగును. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు. e **సింహం** : ఆదాయం సమృద్ధిగా వుండును. యశోభూషణ ప్రాప్తి, అధికార లాభం కలుగును. మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. f **కన్య** : దూర ప్రయాణములు చేస్తారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. స్త్రీలతో సంభాషించునపుడు సంయ మనం పాటించండి. విద్యా ర్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖు లను కలుసుకుంటారు g **తుల** : ఏ రంగమందు ఉన్నవారికైనా బాగుంటుంది. ఖర్చులు అధికం. కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంత మవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు. h **వృశ్చికం** : ఎదుటివారి విష యాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది. i **ధనుస్సు** : కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. j **మకరం** : ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం. బంధువుల రాకపోకలు అధిక మవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు. k **కుంభం** : ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్యలెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు. L **మీనం** : **ఆర్థిక** లావాదేవీలు బాగుండును. విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమ దాయకం.

# ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!

## సంకీర్తన



కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్ఠు వ్యాధి' సంక్రమించింది.

ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.

## ఇక్కడి శిల్పకళ చూసి తీరవలసిందే!

ప్రాచీన క్షేత్రాలను దర్శించినప్పుడు అక్కడి శిల్పకళ అద్భుతమనిపిస్తుంది .. ఆశ్చర్యానందాలను కలిగిస్తుంది. అలా శిల్పకళతో సహా విలసిల్లే క్షేత్రాలలో ఒకటి చిత్తూరు జిల్లా 'సోంపాళ్యం'లో కనిపిస్తుంది. ఇక్కడ ఆవిర్భవించిన చెన్నకేశవస్వామికి విజయనగర రాజులు ఆలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది.

సువిశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం నిర్మించబడింది. పొడవైన ప్రాకారాలు .. మంటపాలు .. స్తంభాలు ఆలయ వైభవానికి అద్దం పడుతుంటాయి. గర్భాలయంలో చెన్నకేశవస్వామి .. ప్రత్యేక మందిరంలో లక్ష్మీదేవి పూజలు అందుకుంటూ వుంటారు. ఈ ఆలయంలో గోడలు .. స్తంభాలు .. మంటపాలు అన్నీకూడా అలనాటి శిల్పకళా వైభవాన్ని ఆవిష్కరిస్తుంటాయి.

పురాణ దృశ్యాలతో పాటు ప్రత్యేక శిల్పాలు ఔరా! అనిపించకమానవు. అమరశిల్పి జక్కన్న .. ఆయన శిష్య బృందం ఈ శిల్పాలను మలిచారని చెబుతారు. అందమైన ఆ శిల్పాలను వాళ్లు మలిచింది రాయితోనా .. మైనంతోనా అనే ఆశ్చర్యం కలిగేంతగా ఆ శిల్పకళ ఉంటుంది. స్వామివారి మహిమలతో పాటు .. అలనాటి శిల్పుల అద్భుతమైన శిల్పకళా చాతుర్యం కారణంగా, ఈ క్షేత్రం మరింత విశిష్టతను సంతరించుకుని కనిపిస్తుంది.






## కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

నర్సీపట్నం : మున్సిపల్ చైర్ పర్సన్ చింతకాయల అనిత, వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు ఆధ్వర్యంలో కేరళ వరద బాధితుల సహాయార్థం నర్సీపట్నంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ అందరూ ఏకతాటిపైకి వచ్చి ఎవరికి తోచినంతగా వారు సహాయం చేసి కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవాలన్నారు. ఎన్నడూ లేని విధంగా వరదల ధాటికి కేరళ రాష్ట్రం భారీగా నష్టపోయిందన్నారు. ఈ సమయంలో వారికి బాసటగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

ఈ ర్యాలీలో, నూకాలమ్మతల్లి ఆలయ చైర్మన్ మాకిరెడ్డి అప్పారావు, నర్సీపట్నం మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు, లయన్స్ క్లబ్, నవ్యలన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్, రోటరీ క్లబ్ షిర్డీ సేవా సంఘం, దుర్గామల్లేశ్వర ఆలయ కమిటీ, డీలర్స్ అసోసియేషన్, బిల్డర్స్ అసోసియేషన్, ప్రైవేటు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ప్రథమ వార్షికోత్సవం






విశాఖపట్నం : భగవాన్ శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ రైల్వే ఏరియా వారు ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాయివ్రతం ఉదయం 9.30 నుంచి 12.30 వరకు జరిగింది. మధ్యాహ్నం భక్తులకు మరియు నారాయణులకు ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 6 గంటల నుంచి రాష్ట్ర అధ్యక్షులు సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ఎస్.జి.చలం అధ్యక్షతలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.ఆర్.నాగేశ్వరరావుతో పాటు జిల్లా సేవాదళ్ కో-ఆర్డినేటర్ రాఘవ, రాష్ట్ర భజన మరియు సాంస్కృతిక కార్యక్రమాల కో - ఆర్డినేటర్ ఎం.ఎస్.ప్రకాశరావు పాల్గొన్నారు. ప్రసంగంలో సందర్భంగా సత్యసాయి విద్యా విహార్ టీచర్ మరియు స్వామి శిష్యులు సురేష్, స్వామి గురించి ఉప దేశించారు. ఈ కార్యక్రమం రైల్వే ఏరియా కన్వీనర్ పి.మోహనరావు ఆధ్వర్యంలో జరిగింది. మోహనరావు మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన మహానుభావులు మరియు సేవాదళ్ మెంబర్స్ భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తీర్థప్రసాదాలతో కార్యక్రమం ముగింపు చేశారు.

# మా భూములు లాక్కోవడం ధర్మమా?

### కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కి వినతిపత్రం సమర్పించిన దళితులు



సబ్బవరం : మండలంలోని బోధవలస గ్రామంలో సర్వే నెంబరు 29లో 85 సెంట్లు బంజరుభూమి గతంలో గత ప్రభుత్వం అనుభవించుటకు యల్లపు అమ్మతల్లికి, 80 సెంట్లు యల్లపు రాములు, లేటు యల్లపు పైడమ్మ, దుర్గమ్మలకు ముగ్గురికి ప్రభుత్వం ఇచ్చియున్నారు. కంది, వేరుశెనగ, పెసలు, ఉలవల పంటలు వేసుకుంటూ వాటిని అనుభవిస్తూ జీవనం సాగిస్తున్నది. కొంతమంది వ్యక్తులు వచ్చి బెదిరించి భూములు ఇవ్వమని, లేకపోతే బలవంతంగా ఖాళీ చేయిస్తామని బెదిరిస్తున్నారు. సబ్బవరం మండల తహశీల్దార్‌కి విన్నవించినా ప్రయోజనం లేదు. సోమవారం యల్లపు అమ్మతల్లి, యల్లపు పైడమ్మ, దుర్గలమ్మ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కి గ్రీవెన్స్‌లో వినతిపత్రం సమర్పించారు. మా పొలంలో జీడి, మామిడి తోటలు ఉన్నాయని, వాటిని నరికి వేస్తామని కొంతమంది రెవెన్యూ సిబ్బంది బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. వాటిపై వచ్చిన ఆదాయంలో మేము బ్రతుకు తున్నామని, భూములు ఇచ్చేస్తే ఎలాగున బ్రతుకుతామని వారు అంటున్నారు. ఈ విషయమై మాకు న్యాయం చేయాలని వారు వినతిపత్రం సమర్పించారు.

# కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షునిగా భానుమూర్తి




అనకాపల్లి : రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి మనమందరం కృషి చేయాలని, మాజీ మున్సిపల్ చైర్మన్ కడిమిశెట్టి రాంజీ, అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ రథశారదిలు మాజీ మంత్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు పసుపులేటి బాలరాజు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులుగా బోయిన బానుమూర్తి యాదవ్, ఉపాధ్యక్షుడుగా తుట్టా రమణ, ప్రదాన కార్యదర్శిగా మొగలపల్లి సుబ్బారావు, కార్యదర్శిగా శరగడం ఉమ, కోశాధికారిగా గౌరిపట్నపు గున్నబాబు కార్యవర్గ సభ్యులుగా గౌపూరి త్రిమూర్తులు, జొన్నాడ శేషులు ఎన్నికయ్యారు. ఎన్నికైన పార్టీ కమిటీ సభ్యులను అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ అయ్యార్ గంగాధర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివి కృష్ణారావు, కడిమిశెట్టి రాంజీ, పూలమాల వేసి సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ పూర్వ వైభవానికి తమవంతు కృషి చేస్తామన్నారు. దశాబ్దాల కాలంపాటు ప్రజల మన్ననలు పొందిన కాంగ్రెస్‌పార్టీ తిరిగి అదికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధి ప్రధాన మంత్రి అవుతారని వారు అన్నారు. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ స్దాయిలో కాంగ్రెస్‌పార్టీని పటిష్టం చేయడంలో భాగంగా ధీటైన నాయకత్వాన్ని ఎంపిక చేయడంలో బాలరాజు నిర్విరామకృషి చేస్తున్నారని, వచ్చే ఎన్నికలలో అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురుతుందని వారు ఆశాబావం వ్యక్తం చేసారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీయేనని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తుట్టా రమణ, శరగడం ఉమ, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలలుగా గురుకుల విద్యార్థులకు సబ్బులకు డబ్బులివ్వలేదు

### బిఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేతల నాగేశ్వరరావు



మాట్లాడుతున్న బిఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేతల నాగేశ్వరరావు

నర్సీపట్నం : నాలుగు నెలలుగా రాష్ట్రంలోని బాలయోగి గురుకులాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు సబ్బులకు, నూనెలకు(కాస్మోటిక్స్ చార్జీలు) డబ్బులు ఇవ్వడం లేదని, పిల్లలు అంటు రోగాల బారిన పడకముందే ప్రభుత్వం స్పందించాలని బిఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేతల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం వీరికి నెలకు రూ.150 చెల్లించాల్సి ఉందన్నారు. గతంలో ప్రతీ నెలా డబ్బులు ఇచ్చేవారన్నారు.

ఇప్పుడు కాంట్రాక్టర్‌కి అప్పగించడం వల్ల నాణ్యత లోపించిన వస్తువులను పంపిణీ చేసే ప్రమాదం ఉందన్నారు. పిల్లల హక్కులు హరించి కాంట్రాక్టర్‌కి కాసులు కూర్చే పనులు ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. ప్రస్తుతం వాతావరణం దృష్ట్యా అత్య వసరంగా కాస్మోటిక్ చార్జీలు చెల్లించకపోతే ఆందోళన చేస్తామని అన్నారు. ఇదిలా ఉండగా అద్దె భవనంలో నడుస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యాలయ హంగులకు రూ.80లక్షలు హెచ్చరించడంపై ఆయన ఆగ్రహించారు. పిల్లలు అవసరాలు మాని అధికారుల హంగులకు ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరుగొల్లు రాజుబాబు, జైభీమ్ మాలమహానాడు లీడర్ పొన్నాపు శేఖర్, డిహెచ్‌పిఎస్ నాయకులు మ్రా నాగరాజు, అల్లంపల్లి ఈశ్వరరావు, బెల్లాల రాజు, డిహెచ్‌పిఎస్ పెదబొడ్డేపల్లి నాయకులు యాదగిరి దాసు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



భీమునిపట్నం : స్థానిక క్రిష్ణాకాలనీ లో వున్న శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం లో స్వామివారికి ప్రత్యేక పూజలు హయగ్రీవ హెూమం నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన కృష్ణ కూచిపూడి నిలయం అదినేత నృత్య కళాకారిణి క్రిష్ణవేణి ఈశ్వర్ ఆద్వర్యంలో సుమారు నలభై మంది బాలికలు ప్రదర్శించిన అన్నమయ్య కూచిపూడి నృత్యాలు కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు. తీర్ద ప్రసాదాలు అందజేసారు. దేవాలయం అద్యక్షులు గాడు అప్పల నాయుడు, ప్రధాన కార్యదర్శి గొరపల్లి. సన్యాసిరావు, ఇతర ప్రతినిధులు కూన. రామకృష్ణ, కంటుభుక్త. ముత్యాలరావు

# సమస్యల పరిష్కారానికి గ్రామదర్శి

### ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు



మహిళల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

యలమంచిలి రూరల్ : సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికే గ్రామదర్శి గ్రామ వికాసం కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు.

సోమవారం యలమంచిలి మండలములోని జంపపాలెం, తురంగలపాలెం, షైక్-అలీ-పాలెం గ్రామంలో తెలుగు దేశం పార్టీ చేపట్టిన గ్రామ దర్శిని - గ్రామ వికాసం కార్య క్రమంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు పర్యటించారు.

ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, పార్టీ జెండా ఆవిష్కరించారు. గ్రామస్తులను కలిసి, వారి అవసరాలను సమస్య లను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమములో మండల్ పార్టీ ప్రెసిడెంట్, స్థానిక మాజీ సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యకారులు, రైతులు సమస్యలు పరిష్కరించాలి




అచ్యుతాపురం: మండలంలోని మత్స్యకారులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిపియం డివిజన్ కన్వీనర్ రొంగలి రాము డిమాండ్ చేశారు. సోమవారం సీపీయం ఆధ్వర్యంలో తహశీల్ధార్ కార్యాలయం వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్ధార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పూడిమడకలో ఇన్ఫోసిస్, ప్రభుత్వం నిర్మించిన ఇళ్ళను అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలన్నారు. ఏపీఐఐసి పెండింగ్ ప్యాకేజిని వెంటనే ఇవ్వాలన్నారు. చేపల వేట నిషేధ భృతి అందని వారికి వెంటనే ఇవ్వాలన్నారు. పరిశ్రమలో ఈ మత్స్యకార నిర్వాసితులకు ఉపాధి కల్పించాలన్నారు. వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఇవ్వాలని ఎన్‌టిపిసికి కేటాయించిన భూములను రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం నాయకులు కె.సోమునాయుడు, చోడిపల్లి అప్పారావు, చేపల తాతయ్య, బుద్ధా రంగారావు, టి.రాములమ్మ, మత్స్యకారులు పాల్గొన్నారు.

# భీమిలి నియోజకవర్గ జనసేన వీర మహిళా రాఖీ పండుగ



భీమునిపట్నం : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు భీమిలి నియోజకవర్గ వీర మహిళా రాఖీ పండుగ ను కేథరిన్ స్కూల్ క్యాంపస్ లో జనసేన పార్టీ నాయకులు అలీవర్ రాయ్ ఆధ్వర్యంలో జరిగింది.

ఈసందర్భంగా అలీవర్ రాయ్ మాట్లాడుతూ సోదర ప్రేమకు ప్రతిరూపంగా మానవ సంబం ధాలను పరిపుష్టం చేసేలా రక్షాబంధన్ వేడుకలు చేసుకోవాలని సూచించిన జనసేన పార్టీ అధ్యక్షులు ఇచ్చిన పిలుపు మేరకు ఈ రాఖీ పండగ జరగుతున్నట్లు తెలిపారు. ప్రతీ ఇంటి ఆడపడుచు రాఖీ కట్టిన కట్టకపోయినా వాళ్ళను జనసేన సైనికులు తమ సొంత ఆడబిడ్డ వలే భావించాలని జనసేన పార్టీ అధినేత పిలుపు మేరకు చేయూతనం దించునన్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా పవన్ కళ్యాణ్ రాసిన శుభాకాంక్షలు పత్రాలను అలీవర్ రాయ్ మహిళలకు అంద జేశారు.

ఈ సందర్భంగా మహిళలు జనసేన నాయుకులు అలీవర్ రాయ్ కార్యకర్తలకు రాఖీలు కట్టారు.

# బిజేపి బలోపేతానికి కృషి చేస్తాం



అనకాపల్లి : రాష్ట్రంలో భారతీయజనతాపార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఇటీవల రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్ష పదవికి ఎన్నికైన తోట విజయలక్ష్మి అన్నారు. స్దానిక వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. భారతీయ జనతాపార్టీల మహిళల ప్రాధాన్యత పెరిగేందుకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని పార్లమెంట్ స్దానాలు గెలిచేందుకు కృషి చేస్తా మన్నారు.

ముందు ముందు మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. తమ నియమకానికి కారకులైన పార్టీ నేతలందరికీ ఈసందర్బంగా దన్యవాదాలు తెలియజేశారు.

# మహిళలు చట్టాలపై అవగాహన ఉండాలి

నాతవరం : మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మ అన్నారు. సోమవారం తాండవ జంక్షన్‌లోని జీడిపిక్కల ఫ్యాక్టరీలో మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం మహిళల కోసం ఎన్నో చట్టాలు వచ్చాయన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ, ఫ్యాక్టరీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

**BEFORE THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM.**

**O.S.176/2017**

**Between :**
**Mulampaka Rambabu ...Plaintiff**
**And:**
**Bandi Srinivasa Rao ...Defendant**
**To,**
**Sri. Bandi Srinivasa Rao,**
**S/o.Sri. Narasimha Rao, Aged about 54 years,**
**Hindu, Resident of FF2, Sri Sai Nivas,**
**Door No: 14-121, MIG 1- 497,**
**Pothina Mallayyapalem, Madhurawada,**
**Visakhapatnam - 530041. (Defendant)**

**PUBLIC NOTICE**

Please take notice that the above plaintiff filed the above mentioned suit for eviction of the defendant from the suit schedule property and for delivery of possession of the same to the plaintiff and other relieves and the same is stood posted to **14-09-2018** for your appearance. You are hereby required to attend before the above mentioned Honourable Court on **14-09-2018 at 10-30 A.M.** in person or through your advocate, failing which, the matters will be decided in your absence.

**K.A.Prakash,**
**Advocate,**
**1-C, Kuppili Apartments,**
**47-11-8, Dwarakanagar,**
**Visakhapatnam -16.**
**Ph:0891 2748408.**

Visakhapatnam,
Dt.20-08-2018

## బొగ్గు శ్రీను జన్మదినోత్సవ వేడుకలకు

# సర్వం సిద్ధం

- భారీ రక్తదాన శిబిరం
- విస్తృత ఏర్పాట్లు చేసిన బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు
- పలు సామాజిక, ఆధ్యాత్మిక, సంస్కృతిక కార్యక్రమాలు
- హాజరు కానున్న పలువురు ప్రముఖులు

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




## జగన్ ఆశయ సాధనకు కృషి చేస్తా


### వైకాపాలో చేరిన మాజీ సర్పంచ్ బోకం అప్పలనాయుడు




సబ్బవరం: విశాఖ రూరల్ జిల్లా సబ్బవరం మండలం తవ్వవానిపాలెం పంచాయితీ మాజీ సర్పంచ్ బోకం అప్పలనాయుడు సోమవారం ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా వైకాపా అధినేత జగన్ సమక్షంలో వైకాపాలో చేరారు. బోకం అప్పలనాయుడుకు జగన్ సాదరంగా స్వాగతించి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బోకం అప్పలనాయుడు రాజకీయ కుటుంబానికి చెందిన వారే కాక, రూరల్ ప్రాంతంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా గుర్తింపు ఉంది. ఈయనగారి తనయుడు బోకం శ్రీనివాస్ ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకునిగా గుర్తింపు పొంది ఎస్.కోట నియోజకవర్గంలో వైకాపాకు విశిష్టమైన సేవలందించి ఎస్.కోట నమన్వయకర్తగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఈ సందర్భంగా బోకం అప్పలనాయుడు మాట్లాడుతూ జగన్ తండ్రి, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి దేశానికి చేసిన కృషి అనిర్వచనీయమని అన్నారు. రాజన్న ఆశయ సాధనకు కృషి చేస్తున్న రాజన్న తనయుడు జగన్ కాబోయే ముఖ్యమంత్రి పదవిని ఆలంకరించగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రణాళిక అమలు చేయడానికి గ్రామంలో తీవ్ర కృషి చేశారు. జగనన్న పాదయాత్ర, ఆశయ సాధనకు ఆకర్షితుడనై వైకాపాలో చేరానని మాజీ సర్పంచ్ బోకం అప్పలనాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు,ఉత్తర నియోజకవర్గ సీనియర్ నాయకుడు చొక్కాకుల వెంకటరావు, పెందుర్తి సమన్వయకర్త అదీప్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాంగణ నియామకాలలో గీతం విద్యార్థుల ప్రతిభ



విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వరుసగా జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో విద్యార్థులు సత్తా చాటుతున్నారు. సోమవారం బహళ జాతి సంస్థ 'ఎన్‌సిఆర్' నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్, మొబైల్ పేమెంట్, పిఓఎస్ సిస్టమ్స్‌లో పేరు గాంచిన ఎన్‌సిఆర్ సంస్థ అయిదు విభాగాలలో విద్యార్థులను నిశితంగా పరీక్షించి ఎంపిక చేసుకుంది. గీతం ఇంజనీరింగ్ సిలబస్, పరీక్షా విధానం ఉన్నతంగా ఉందని ఎన్‌సిఆర్ ప్రశంసించింది. ఎంపికయిన 15 మంది విద్యార్థులకు రూ.6.5 లక్షల రూపాయల చొప్పన వార్షిక వేతనం లభించనుంది. కాగా ఉద్యోగాలకు ఎంపికయిన విద్యార్థులను గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ట్రైనింగ్-ప్లేస్‌మెంట్ విభాగం డైరక్టర్ గురుమూర్తి గంగాధరన్ అభినందించారు.

## కేరళ వరద బాధితులకు గీతం ఎన్‌ఎస్‌ఎస్ బాసట




విశాఖపట్నం : కేరళ వరద బాధితులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), నేషనల్ కెడెట్ కాప్స్ (ఎన్‌సిసి) వలంటీర్లు బాసటగా నిలిచి రెండు లారీలతో సహయ సామగ్రిని సోమవారం స్థానిక కేరళ కళాసమితి కోశాధికారి మనోజ్‌కు అందజేశారు. కేరళలో ప్రకృతి విలయానికి తల్లడిల్లిన విద్యార్థులు గీతం ప్రాంగణంలో స్వచ్ఛంద సహయాన్ని కోరుతూ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయగా విద్యార్థులు, అద్యాపకుల నుంచి అనూహ్య స్పందన లభించింది.బియ్యం బస్తాలతో పాటు పప్పుదినుసులు, మందులు, కొత్తదుప్పట్లు, చిన్న పిల్లల దుస్తులు, బిస్కట్లు ఇతర తినుబండారాలు, చీరల వంటివి సేకరించి వేరు,వేరుగా బాక్సులలో ఉంచారు. దాదాపు వంద మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు దీనికోసం అవిశ్రాంతంగా పనిచేశారు. కార్యక్రమానికి గీతం విద్యార్థి వ్యవహరాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ వేణుగోపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రం ఆఫీసర్ వందన సంధానకర్తలుగా వ్యవహరిం చారు. ఎన్ఎస్ఎస్ తరపున విద్యార్థి జి.నవీన్, ఎన్‌సిసి తరవున సాయి అనీష్ పాల్గొన్నారు. కాగా గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు విద్యార్థులను అభినందించారు.

## జీవిఎంసి గ్రీవెన్సుకు 148 ఫిర్యాదులు



విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 148 ఫిర్యాదులు అందాయి. కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 148 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 42 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్ కు సంబంధించి 14, నాలుగవ జోన్‌కు సంబంధించి 9, ఐదవ జోన్‌కు సంబంధించి 73, ఆరవ జోన్‌కు సంబంధించి 10 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సం బంధించి 21, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 8, ఇంజనీ రింగ్ విభాగానికి సంబంధించి 57, యుసిడి విభాగానికి సంబం ధించి 8, డిప్యూటి ఎడ్యూకేషన్ విభాగానికి సంబంధించి రెండు, ఇ.ఇ (స్మార్ట్‌సిటీ) విభాగానికి సంబంధించి ఒకటి, హార్టి కల్చర్ విభాగానికి సంబంధించి రెండు, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 25, ఇతరులకు సంబంధించి 24 ఫిర్యాదులు అందాయి.

## జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం



భీమునిపట్నం : భీమిలి జోన్ 27,వార్డు లో సర్వే నెంబర్ 12 సంగివలస కోలనిలో శశి విద్యాసంస్థ లు యొక్క మురుగు నీరు కాలువ లో విడిచి పెట్టడం వల్ల కాలని అంతా మురుగు నీరు రావడం వలన జ్వరాలు అంటు వ్యాధులు కాలని అంతా వ్యాపించి ఆసుపత్రి పాలు అవుతున్నారని. కాలేజి పై తక్షణ మే చర్య తీసుకోవాలని, అలాగే 14 వార్డు నుండి 27 వార్డు లో కాలువలు రోడ్లు కరెంట్ స్తంభాలు వేయాలని జోనల్ కమిషనర్ పి. దుర్గాప్రసాద్ కు భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమం లో లీగల్ సెల్ అధ్యక్షులు చోడిపిల్లి, సాయి జయశంకర్, ఉపాధ్యక్షులు పెంటపిల్లి యోగి , ఆర్గనైజింగ్ సెక్రటరీ గిడుతూరి శ్రీనివాస్, అధికారి ప్రతినిధి ,మారోజు ,సంజీవ్ కుమార్ ,సెక్రటరీ అప్పికొండ, నూకరాజు, టి. ఎన్. టి యు సి అధ్యక్షులు వియ్యపు ఫోతురాజు , కాళ్ళ క ృష్ణ రావు మాస్టర్, దాసరి వేణుగోపాల రావు లు పాల్గొన్నారు.

## వ్యాన్ ఢీ కొని బాటసారి మృతి



భీమునిపట్నం : తగరపువలస హై అవంతీ కాలేజ్ దగ్గర విజయనగరం జిల్లా తూడెం గ్రామం కు చెందిన నీలాపు. పెరు మాలు (40) విజయనగరం నుండి విశాఖపట్నం వెళుతున్న వేన్ రివర్స్ చేస్తుండగా రోడ్ మీద తూడెం వెలడానికి నిలబడిన అతనిని వెనుక నుంచి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మ ృతి చెం దాడు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ హాస్పటల్ కి తరలిం చారు. భీమిలి సి.ఐ.బాలసూర్యా రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నీటి నిల్వలను తొలగించాలని రైతులు వినతి

గొలుగొండ : స్టే ఉన్న భూమిలో నీటి నిల్వలను తొలగించాలని రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మండలంలోని జి.కొత్తూరు రెవెన్యూ గ్రామంలో గత 50 ఏళ్ల క్రితం సర్వే నంబర్ 13లో ఎ,77.9 ఎకరాలకు ప్రభుత్వం జి.కొత్తూరు, చీడిగుమ్మల గ్రామానికి చెందిన 14 మందికి పట్టాలను మంజూరు చేసింది. అయితే రావణాపల్లి రిజర్వాయర్ నిర్మాణం అనంతరం ఆయా ప్రాంతంలో చెరువులకు పట్టాలు మంజూరు చేశారు. దీంతో జి.కొత్తూరు గ్రామస్థులు చెరువులో ఆక్రమణలు తొలగించాలని అధికారులకు వినతిపత్రం అందించారు. దీంతో ఆక్రమణలు తొలగించే పనులు రెవెన్యూఅధికారులు చేపట్టారు. అనంతరం ఆక్రమణలు తొలగించిన రైతులు కోర్టు నుచి స్టే తెచ్చుకున్నారు. స్టే వివరాలు తహశీల్దార్‌కు, ఆర్‌డిఒకు అందించామని రైతులు తెలిపారు. జాతీయ, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఆయా పొలాలు చెరువుగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు కావడంతో గట్లు పటిష్టం చేశారు. అయితే ప్రస్తుతం రావణాపల్లి నీటిని వరినాట్లకు విడుదల చేశారు. దీంతో ఆయా పొలాల్లో నీరు చేరడంతో దమ్ములు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నామని, నీటిని తొలగించేందుకు గట్టును తొలగించాలని రైతులు అధికారులను కోరినప్పటికీ ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## వడ్డీ లేని రుణంపై ఎరువులు

రోలుగుంట : చెరకు రైతులకు వడ్డీ లేని రుణంపై ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు రోలుగుంట ఏరియా కేన్ ఇన్‌స్పెక్టర్ డి.శివరామరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక చెరకు కాటా ఆవరణలో గల గోదాంలో సూపర్, పొటాష్, యూరియా ఎరువులు ఉనా యన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## నెహ్రూ మ్యూజియంను మూసివేయొద్దు

కాంప్లెక్స్‌లో నెహ్రూ మెమోరియల్ ఉంది. ఈ కాంప్లెక్స్‌ను మాజీ ప్రధానుల మ్యూజియంగా మార్చాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఈ విషయమై ప్రధాని మోదీకి లేఖ రాశారు. గత శుక్రవారం ఈ లేఖను మోదీకి పంపినట్లు తెలుస్తోంది. ఇందులో మన్మోహన్ సింగ్ వాజ్‌పేయీ హయాం నాటి భాజపా ప్రభుత్వం తీరును కూడా ప్రస్తావించారు. చరిత్ర, వారసత్వానికి గౌరవమిచ్చి జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ జోలికి వెళ్లకుండా వదిలేయండి. నెహ్రూ కేవలం కాంగ్రెస్‌కు చెందిన వ్యక్తే కాదు.. ఈ దేశానికి ప్రధాని. ఈ మెమోరియల్ భారత తొలి ప్రధానికి గుర్తు. ఈ దేశం కోసం ఆయన ఎంతో కృషి చేశారు. ఆయన గొప్పతనాన్ని ప్రత్యర్థులు కూడా మెచ్చుకున్నారు. భాజపా అగ్రనేత వాజ్‌పేయీ హయాంలోనూ ఈ మెమోరియల్ మార్చేందుకు ఎలాంటి ప్రయత్నాలు జరగలేదు. కానీ ఇప్పుడు ఈ మెమోరియల్‌ను మార్చాలని ప్రభుత్వం అజెండాగా పెట్టుకోవడం బాధాకరం అని మన్మోహన్ లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ మరణించిన సమయంలో వాజ్‌పేయీ పార్లమెంట్‌లో చేసిన ప్రసంగాన్ని కూడా మన్మోహన్ లేఖలో ప్రస్తావించారు. పండిత్‌జీ మరణించిన సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ పార్లమెంట్‌లో ఇలా అన్నారు.. తీన్‌మూర్తి కాంప్లెక్స్‌కు మళ్లీ ఎవరు వచ్చినా నెహ్రూ ఉన్నప్పుడు వచ్చినంత ఖ్యాతీ రాదు. ఆయన వ్యక్తిత్వం అజరామరం. ప్రతిపక్షాలను ఏకతాటిపై తీసుకొచ్చే తత్వం, హుందాతనం, గొప్పతనం మళ్లీ చూడలేమేమో. ఆయన ఆదర్శాలు, ఈ దేశంపై ఆయనకున్న ప్రేమను మనమంతా గౌరవించాలి అని వాజ్‌పేయీ నెహ్రూను కొనియాడారు అని మన్మోహన్ గుర్తుచేశారు. సెంటిమెంట్‌ను గౌరవించి నెహ్రూ మోమోరియల్‌కు మార్పులు చేర్పులు చేయొద్దని మన్మోహన్ ప్రధాని మోదీని కోరారు.

## ముస్లింలకు తెదేపా పెద్దపీట

ప్రభుత్వం అమలు చేయని రీతిలో సంక్షేమ కార్యక్రమాలను తెదేపా అమలు చేసిందన్నారు. కిందటి ప్రభుత్వాలు ముస్లింలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నాయి గానీ వారి సంక్షేమాన్ని పట్టించుకోలేదని మంత్రులు పుల్లారావు, ఆనందబాబు అన్నారు. భాజపాకు మద్దతిచ్చామన్న కారణంతో మైనార్టీలు దూరం జరిగినా.. తెదేపా ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తించారని వారు అన్నారు. మోదీ ప్రభుత్వంపై తెదేపా చేస్తున్న పోరాటాన్ని వారంతా స్వాగతిస్తున్నారని, పెద్ద ఎత్తున ఈ సదస్సులో పాల్గొనేందుకు ఉత్సాహం చూపుతున్నారని చెప్పారు.

## గ్రామాల ముంగిటకే నగదు సేవలు

ఉంటుందని తెలిపారు. ఈ వాహనానికి జీపీఎస్ సిస్టం కూడా ఏర్పాటు చేశామని, ఎప్పుడు ఏ గ్రామంలో ఎంత సమయం వాహనం ఉన్నదీ ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చునన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు.

'కేరళ వరద బాధితులకు రూ. లక్ష 70 వేలు సహాయం'

కేరళ వరద బాధితులకు సహాయం నిమిత్తం డీసీసీబీ సిబ్బంది తమ రోజు జీతాన్ని మొత్తం రూ. లక్ష 70 వేల చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి యండీ మిల్టన్, జీసీసీబీ జనరల్ మేనేజర్ డి. అన్నపూర్ణ, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ ఏడాది వర్షాలకు 1074మంది బలి

443 మంది బలైపోగా ఉత్తర్ ప్రదేశ్‌లో 218మంది, పశ్చిమ బంగాలో 198మంది, కర్ణాటకలో 166మంది, అసోంలో 49మంది మ ృతి చెందారు. అదే విధంగా దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో 17,14,863మంది తల దాచుకున్నారు. కేంద్ర హెూంమంత్రిత్వశాఖ ఈ వివరాలను వెల్లడిస్తూ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్‌తోపాటు త్రివిధ దళాల సేవలను కొనియాడింది. ఐదు రాష్ట్రాల్లో భారీ వర్షాలు సంభవించినప్పుడు వారు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బాధితులను కాపాడారని, వారి సాహసాలు అభినందనీయమని ప్రశంసించింది.

## అశ్రునివాళుల మధ్య రావులపాలెం చేరుకున్న రథం

రావులపాలెం: రాష్ట్రాన్ని, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ప్రధానమంత్రి వర్యులు భారతరత్న అటల్ బీహారీ వాజ్‌పేయికే దక్కుతుందని రాష్ట్ర కాపు జెఎసి నాయకులు ఆకుల రామకృష్ణ అన్నారు. ఇటీవల మృతిచెందిన వాజ్‌పేయి చితాభస్మం కృష్ణాజిల్లాలో బయలుదేరి పశ్చిమగోదావరి మీదుగా తూర్పుగోదావరి జిల్లాకు చేరుకుంది. రాష్ట్ర కార్యదర్శి అయ్యాజీ వేమా, యాళ్ళ దొరబాబు, ఎ.పి.ఆర్. చౌదరి, జిల్లా అధ్యక్షులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కంకటాల వెంకటరత్నం (నాని), రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తమనంపూడి రామకృష్ణారెడ్డి, ఆర్.వి. నాయుడు, నల్లా పవన్ లు రథం వెంట ఊరేగింపుగా కళావెంకట్రావు జంక్షనుకు చేరుకొని జన సందోహం నడుమ కన్నీటి పర్యంతమై స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రజల సందర్శనార్ధం ఉంచారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆకుల రామకృష్ణ చితాభస్మం కలశం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆకుల మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నేషనల్ హైవే రోడ్లను విస్తరించిన మహానేత అని, దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేసిన వ్యక్తి అని, మేమున్నాం అంటూ మన దేశ అణుశక్తి బలాన్ని ప్రయోగించి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని, పార్టీలకతీతంగా అజాత శత్రువుగా ఉంటూ రాష్ట్రాల అభివృద్దే దేశాభివృద్ధి అని చాటిచెప్పారని అన్నారు.

సంత్ నిరంకారి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ఉచిత కంటి వైద్య శిబిరం


విశాఖపట్నం: సంత్ నిరంకారి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్, భారత రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంత్ నిరంకారి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో ముఖ అతిధిగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వేణుగోపాల్, కార్యదర్శి కె.వి.ఆర్.ఎం. రాజు, నిరంకారి సద్గురువు హర దేవ్ జి. మహరాజ్, అధ్యక్షుడు ప్రేమ్ పూరి, సభ్యులు పి.వి.రావు,సత్యనారాయణ రాజు, రవి, గడ్డేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## హిప్నో థెరపిస్టుగా డా.శ్రీపాద ఉత్తీర్ణత



అమలాపురం: స్థానిక పట్టణానికి చెందిన ప్రముఖ మనోవిజ్ఞాన వేత్త డా.శ్రీపాద రామకృష్ణ హిప్నో థెరపిస్టుగా అర్హత సాధించారు. ఆంధ్ర ప్రదేశ్ సమాఖ్య ఆధ్వర్యంలో విశాఖ పట్టణా నికి చెందిన హిప్నాటిజం అధీకృత శిక్షకులు డా. బి. ఉమా మహేశ్వరరావు అందించిన నిర్దిష్ట శిక్షణ అనంతరం ప్రదర్శన, సమర్థతల పరీక్షల్లో ఉత్తీర్ణతతో ఈ ధృవీకరణను సమాఖ్య అధ్యక్షులు డా.ప్రత్యూష సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డా. శ్రీపాద అంకున్నారని తెలిపారు. మానవ మస్తిష్కాన్ని సుప్త చేతనావస్థలోకి తీసుకువెళ్ళి అప్పుడు ఇచ్చే నిర్ణేత సూచనలతో అనేక సమస్యల నుండి అసంబద్ధ భయాల నుండి విముక్తులను చేయడానికి హిప్నో చికిత్స ఒక అద్భుతమైన సాధనమని ఆయన అన్నారు. ఈ నాటి సమాజంలో డెబ్బైశాతం మంది ముఖ్యంగా యువత చాలా చిన్న విషయాలకు సైతం సున్నితమైన ఆలోచనా ధోరణితో అతిగా స్పందించే సమస్య ఉందని, ఇలాంటి వైజ్ఞానిక పద్ధతులు విస్తృతంగా ఉపయోగపడతాయని ఆయన వివరించారు. అలాగే హిప్నాటిజంలో వినోదం కూడా చేయవచ్చని, కానీ అందుకోసం కాకుండా వివేకవంతమైన సమాజాన్ని నిర్మించడానికి తాను కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక బివిసి కళాశాలలో సోమవారం జరిగిన అభినందన సభలో బివిసి విద్యా సంస్థల అధినేత బోనం కనకయ్య, ఓడలరేవు బివిసి కళాశాల ప్రిన్సిపాల్ డా.డిఎస్‌వి ప్రసాద్, డా. చింతా శ్యామ్‌కుమార్, మోటుపల్లి శ్రీధర్ తదితరులు ఉన్నారు.


# కనుమరుగౌతున్న చిట్టివలస మిల్లు భూములు




విశాఖపట్నం : చిట్టివలస జూట్‌మిల్లు 2009 ఏప్రిల్ 20న అక్రమంగా యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. నేటికి సుమారు పది సంవత్సరాలు వరకు పత్తాలేని యాజమాన్య ప్రతినిధి కె.కె.భజోరియా, మంత్రి గంటా శ్రీనివాసరావు కుమ్మక్కై స్థలాలు అమ్మకానికి పథకం రూపొందించారని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. సుమారు 70 ఎకరాలు గల రూ.700 కోట్లు విలువ చేసే భూములను రియల్ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు రంగం సిద్దం చేశారు. దీనివల్ల ఎంతో ఘన చరిత్ర కలిగిన చిట్టివలస జూట్‌మిల్లు నేడు కనుమరుగౌతోంది. ప్రజలు ఉపయోగించుకునే ఫుడ్‌బాల్ గ్రౌండ్, కళ్యాణమండపం కనుమరుగౌతాయి. దీన్ని కాపాడుకోవలసిన బాధ్యత కార్మికవర్గంపై వున్నది. ఈ దుర్మార్గమైన కుట్రలను స్వస్తి చెప్పి జూట్‌మిల్లును ప్రభుత్వం స్వాధీనం చేసుకొని మిల్లును తెరిపించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. కేవలం 60 కోట్ల రూపాయల పెట్టుబడితో జూట్‌మిల్లును 3 నెలలో తెరిపించవచ్చు. 6వేలమందికి ఉపాధి కల్పించ వచ్చు. విశాఖ జిల్లా గ్రామీణ ప్రాంతంలోని జూట్‌మిల్లును కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్‌ఫీల్డ్ ఉద్యమం సాగుతున్నది. ప్లాస్టిక్‌ను పూర్తిగా తగ్గించాలి. ఆహార ధాన్యాలు ఇతర సరుకులో జూట్ వాడకం అనివార్యం. జూట్ పరిశ్రమ కాపాడుకుంటేనే ఇది సాధ్యం. విజయ నగరంలోని 3 జూట్‌మిల్లులు అరుణ, ఈస్ట్‌కోస్ట్, హుబ్లీ, బొబ్బిలి జూట్‌మీల్లులు ఇప్పటికే మూతవేసారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ మందికి ఉపాధి కల్పించగలిగిన పరిశ్రమ జూట్. ప్రభుత్వం గ్యారంటీ ఇస్తే కంపెనీ తెరిపిస్తామని గతంలో చర్చల్లో యాజమాన్యం చెప్పింది. తాను అధికారంలోకి వస్తే జూట్‌మిల్లును తెరిపిస్తామని మంత్రి గంటా శ్రీనివాసరావు గారు సైతం 2014 ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. విదేశీ కంపెనీలకు బాండ్లు యిచ్చి, కరెంట్, భూములు, నీరు లాంటి సౌకర్యాలు కల్పించి, బాండ్లు ఇచ్చే చంద్రబాబు ప్రభుత్వం చిట్టివలస జూట్‌మిల్లును ప్రారంభించేందుకు ఎందుకు గ్యారంటీ ఇవ్వరు? ఎన్నికల ముందు కార్మికులకు ఎంతో కొంత ముట్టజెప్పి కంపెనీని రియల్ ఏస్టేట్ వ్యాపారానికి మళ్లించాలని యాజమాన్యం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. జూట్‌మిల్లు మూతబడి గత 9సంవత్సరలలో 2137 మంది కార్మికులు రిటైయ్యారు. వారికి జీతాలు గాని, పైనల్ సెటిల్‌మెంట్ గాని ఇంత వరకు చెల్లించలేదు. కంపెనీ తెరిచినా కార్మికులు ఉద్యోగాల్లోకి రారని ప్రచారం చేస్తున్నారు. ఇది శుద్ధతప్పు. చిట్టివలస ప్రాంతంలో నేటికి 40% మంది ప్రజలు కడుపేదరికంతో ఉన్నారు. తగినన్ని ఉపాధి, అవకాశాలు లేక ఆటో డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డులు, వాచ్‌మెన్, ముఠా, కళాసీలుగా ఈ ప్రాంతంలో దళితులు, పేదలు బ్రతుకులీడుస్తున్నారు.

చిట్టివలస జూట్‌మిల్లు తెరిపిస్తే వీరందరికి ఉపాధి దొరుకుతుంది. కార్మికులకు జీతాల క్రింద రు.149.09 కోట్లు బకాయిలు, వడ్డీతో సహా చెల్లించాలని లేబర్ కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలి. రిటైర్ అయిన కార్మికులందరకు వారి సర్వీస్ కాలమంతా జీతాలు మరియు నష్ట పరిహారం చెల్లించాలి. కార్మికులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా యాజమాన్యం, రాజకీయ నాయకులు భూములు అమ్ముకొని కోట్ల రూపాయలు గడించి కార్మికుల పొట్టగొట్టాలని చూస్తున్నారు. దీన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నది. యాజమాన్యం, ప్రభుత్వం చేసే కుట్రలను కార్మికవర్గమంతా ఐక్యంగా ఎదుర్కోవాలి. పోరాటాలకు సన్నద్ధం కావాలి. మిల్లును తెరిచేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కార్మికులకు సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది.










• VIJAYABHANU - Visakhapatnam •
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com